# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం

## హైదరాబాద్

## పిహెచ్.డి. ప్రవేశ ప్రకటన (కేటగిరీ-I) 2025-26

**ప్రకటన సంఖ్య: SPTU/Acad./Ph.D./2025-26** **తేదీ : 23-02-2026**

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి గాను వివిధ విభాగాలలో/సబ్జెక్టులలో **పిహెచ్.డి. (Ph.D.) ప్రోగ్రామ్** ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నోటిఫికేషన్ కేవలం **జాతీయ స్థాయి పరిశోధన ఫెలోషిప్ పొందిన** అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుంది.

**1. అర్హత**

కింద పేర్కొన్న జాతీయ స్థాయి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, ప్రస్తుతం ఫెలోషిప్ (Fellowship) పొందుతున్నవారు

- **UGC -JRF / NFST-NFSC మొదలైన జాతీయ స్థాయి ఫెలోషిప్ లు పొందుతున్నవారు**
- అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో కనీసం **55% మార్కులతో** (SC/ST/BC/EWS) మరియు దివ్యాంగ అభ్యర్థులకు **50% మార్కులతో** పీజి (Master's Degree) ఉత్తీర్ణులై ఉండాలి.
- UGC వేతనం పొందుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు JRF ఉత్తీర్ణత పొందినట్లయితే; వారు కూడా NOC సమర్పించి, దరఖాస్తు చేసుకోవచ్చు.

**2. అందుబాటులో ఉన్న సబ్జెక్టులు**

1. తెలుగు సాహిత్యం, 2. జానపదకళలు, 3. జానపద గిరిజన విజ్ఞానం, 4. నృత్యం, 5. రంగస్థలకళలు,
6. సంగీతం

✓ జానపద గిరిజన విజ్ఞానానికి సంబంధించి ఈ క్రింది సబ్జెక్టులలో ఎం.ఎ. చేసిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

(a) M.A. History/ Cultural Studies (b) M.A. Linguistics
(c) M.A. Anthropology (d) Sociology (e) Folklore
(f) M.A. Language (Telugu/English)
(g) M.A./M.P.A. Performing Arts (Folk Arts)

**3. వివిధ సబ్జెక్టులలో ఖాళీల వివరాలు**

| క్ర.స | శాఖ/పీఠం | సబ్జెక్టు | సీట్లు |
|---|---|---|---|
| 1 | తెలుగుశాఖ, హైదరాబాదు | తెలుగు | **06** |
| 2 | జానపదకళల శాఖ | జానపద కళలు | **02** |
| 3 | జానపద గిరిజన విజ్ఞాన పీఠం, వరంగల్ | జానపద గిరిజన విజ్ఞానం | **04** |
| 4 | నృత్య శాఖ | నృత్యం | **02** |
| 5 | రంగస్థలకళల శాఖ | రంగస్థల కళలు | **02** |
| 6 | సంగీత శాఖ | సంగీతం | **02** |

**గమనిక:- దివ్యాంగులకు మొత్తం సీట్ల మీద అయిదు శాతం మేరకు అవకాశం కల్పించబడుతుంది.**

**4. దరఖాస్తు ప్రక్రియ**

- **దరఖాస్తు విధానం:** అభ్యర్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ https://teluguuniversity.ac.in/ నుండి దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు లేదా విద్యాత్మక విభాగం నుండి పొందవచ్చు.

- **దరఖాస్తు రుసుము: రూ. 2,000/-**
- **చెల్లింపు విధానం:** డిమాండ్ డ్రాఫ్ట్ (DD) రూపంలో **"The Registrar, Suravaram Pratapareddy Telugu University", Hyderabad.**
- **దరఖాస్తు సమర్పణ:** నింపిన దరఖాస్తులను, సంబంధిత ధ్రువపత్రాల ప్రతులు, డిమాండ్ డ్రాఫ్ట్ (డి.డి.) తేది: 16.03.2026 సాయంత్రం 5 గంటలలోపు విద్యాత్మక విభాగంలో పోస్టు ద్వారా గాని, వ్యక్తిగతంగాని సమర్పించాలి.

**5. ఎంపిక విధానం**

- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేరుగా **ఇంటర్వ్యూ (Interview)** నిర్వహించబడుతుంది.
- అభ్యర్థులు తమ పరిశోధన ప్రతిపాదనను (Research Proposal) విభాగాధిపతుల కమిటీ (DRC) ముందు ప్రదర్శించాల్సి ఉంటుంది.
- అకడమిక్ రికార్డ్, ఇంటర్వ్యూ, ఇంకా రోస్టర్ పాయింట్స్ ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది.

* * *